పట్టపగలే దారుణ హత్య

అన్నను పొడిచి చంపిన తమ్ముళ్లు.. మేడ్చల్‌లో నడిరోడ్డుపై దారుణం



నడి రోడ్డుపై ఉమేశ్‌ను కత్తితో పొడుస్తున్న నిందితులు

మృతదేహం వద్ద రోదిస్తున్న ఉమేశ్ భార్య

మేడ్చల్, ఫిబ్రవరి 16: మేడ్చల్ పట్టపగలే నడి రోడ్డుపై దారుణం జరిగింది. సొంత అన్నను తమ్ముడు, తన చిన్నాన్న కొడుకుతో కలిసి వెంటాడి వేటాడి బసిపోయేటట్టు జాతీయ రహదారిపై కత్తులతో దాడి చేసి చంపారు. ప్రాణం పోయే వరకు కసి తీరా చంపారు. అందరూ స్తుండగానే ఈ దారుణ ఘటన జరగడంతో మేడ్చల్ ఒక్కసారి ఉలిక్కి పడింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.... కామారెడ్డి జిల్లా శ్రీ మాచారెడ్డికి చెందిన గుగులోతు గన్యా మేడ్చల్ ఆర్టీసీ డిపో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గన్యా దంపతులకు ఉమేశ్ (24), రాకేశ్(22), హరిణి ముగ్గురు సంతానం ఉన్నారు. ఉద్యోగ బాటలో కుటుంబంతో సహా మేడ్చల్ కు వచ్చి, ఆర్టీసీ కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. పెద్ద కొడుకు ఉమేశ్ పెళ్లి అయి భార్య ప్రియాంక ఇద్దరు సంతానం ఉన్నారు. రాకేశ్, హరిణి చదువకుంటుండగా ఉమేశ్ మద్యానికి బానిసై కుటుంబ సభ్యులపై వేధింపులకు పాల్పడుతున్నాడు. భౌతికంగా దాడులకు దిగుతున్నాడు. ఎన్నో ఏండ్లుగా కుటుంబ సభ్యులతో ఉమేశు గొడవలు లెత్తుతున్నాయి. తల్లిదండ్రులతో పాటు తమ్ముడు, భార్యపై కూడా దాడికి దిగుతున్నాడు. ఇదే బాటలో ఆదివారం కూడా ఉమేశ్ మద్యం తాగి వచ్చి కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. విషయాన్ని తెలుసుకున్న రాకేశ్, తన చిన్నాన్న కొడుకు అయిన లక్ష్మణ్, బంధువులు నవీన్, నరేశ్, సురేశ్ తో కలిసి అన్న అద్దెకు ఉన్న ఇంట్లో ఉమేశ్ తో గొడవకు దిగారు. వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించడంతో ఎదురు తిరిగారు. ఇంట్లో ఉన్న బీరు సీసా, కత్తులతో ఉమేశ్‌పై దాడికి పాల్పడ్డారు. అక్కడే అతడికి రక్త గాయాలు అయ్యాయి. దీంతో భయకంపితుడైన ఉమేశ్ ఆర్టీసీ కాలనీ నుంచి జాతీయ రహదారిపై పరుగులు పెట్టాడు. అతడిని రాజేశ్, లక్ష్మణ్ తరుముకుంటూ వచ్చారు. బస్ డిపో ఎదుట పట్టుకున్న వారు ఉమేశ్‌పై కత్తులతో దాడి చేసి, హతమార్చారు. చనిపోయాడని నిర్ధారించుకున్నాక తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. విషయాన్ని తెలుసుకున్న ఉమేశ్ తల్లి, భార్య తన పిల్లలతో సహా ఘటనా స్థలానికి వచ్చి, రోదించారు. కాగా విధి నిర్వహణలో భాగంగా తూప్రాన్ వైపు వెళ్తున్న గన్యాను తిరిగి డిపోకు రప్పించారు. అతడు మీడియాతో మాట్లాడుతూ పెద్ద కొడుకు ఉమేశ్తో చాలా గొడవలు జరుగుతున్నాయన్నారు. ఏ పని చేయకుండా కుటుంబ సభ్యులందరిని ఇబ్బంది పెడుతున్నాడని చెప్పారు. దుబాయికి పంపాలని ప్రయత్నం చేసినా ఏజెంట్తో గొడవ పెట్టుకొని, తిరిగి మేడ్చలకు వచ్చాడని తెలిపారు. సమాచారం అందుకున్న సీఐ సత్యనారాయణ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మేడ్చల్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఉమేశ్ వేధింపులను భరించలేని సోదరుడు ఉమేశ్‌పై రాకేశ్, లక్ష్మణ్ పాటు మరో ముగ్గురు పథకం ప్రకారం దాడి చేసి, హతమార్చినట్టు తెలుస్తోంది. కాగా ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కత్తితో దాడి విషయం తెలియగానే తాము ఘటనా స్థలానికి వెళ్లి, గాయపడిన ఉమేశ్ ను మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. అతడి ఒంటిపై 12 కత్తిపోట్లు ఉన్నాయని తెలిపారు. వైద్యులు పరీక్షించి, చనిపోయినట్టు నిర్ధారించారని తెలిపారు. మృతుడు మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బంది పెడుతుండటంతో అతడిత మ్ముడు రాకేశ్, వరుసకు సోదరుడైన లక్ష్మణ్ తో కలిసి హత్య చేసినట్టు ప్రాథమిక విచారణ తెల్సిందన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించామని ఆయన చెప్పారు. గతంలో మృతుడిపై పలు పోలీస్ స్టేషన్లలో ఒక హత్య కేసుతో పాటు దాడి, దొంగతనం తదితర కేసులు నమోదైనట్టు తెలిపారు. కాగా పోలీసులు రాకేశ్, లక్ష్మణ్ తో పాటు నరేశ్, సురేశ్, సురేశ్ ను అదుపులోకి తీసుకున్నట్టు విచారిస్తున్నట్టు సమాచారం.

మీ ఆవిడని నాకిచ్చేయ్

- ప్రియురాలి భర్తతో గొడవపడ్డ ప్రియుడు
- నిరాకరించిన ప్రియురాలి భర్త
- పెట్రోల్ పోసుకుని ప్రియురాలి ఇంటిముందు నిప్పంటించుకున్న ప్రియుడు
- తీవ్రంగా కాలిన గాయాలతో చికిత్స పొందుతూ దవాఖానలో మృతి
- యాదగిరినగర్ లో చోటుచేసుకున్న ఘటన

వెంగళరావునగర్, ఫిబ్రవరి 16: ' నీ భార్యని నాతో పంపించేయ్..ఆవిడ నాక్కావాలి. ఆవిడని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. ఎన్నాళ్ళని మీ ఇంట్లోనే ఉండిపోను?..మీ ఆవిడని నాకు ఇచ్చేస్తే హాయిగా మా జీవితం మేము బతుకుతాం' ఆవిడ భర్తతో తెగేసి చెప్పాడో ప్రియుడు. 'నీకేమైనా మతిగాని పోయిందా.. నా పెళ్ళాన్ని ఇచ్చేయమని నన్నే అడుగుతావా' అంటూ ప్రియురాలి భర్త ప్రశ్నిస్తూ గొడవపడ్డారు. 'భార్యాపిల్లల నుంచి దొరకని ప్రేమ, సంతోషం మీ ఆవిడతో లభిస్తుంది. ఆమెని దూరం చేస్తే తట్టుకోలేను' అని చెప్పాడా ప్రియుడు. చివరకు ఇక ఆవిడ తనకు దక్కదేమోనన్న ఆవేదనతో ఆ ప్రియుడు వ్యథ చెంది ప్రియురాలి ఇంటి ఎదుట ఐదు లీటర్ల పెట్రోల్ శరీరం పై పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని యాదగిరినగర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా ఆనందపురానికి చెందిన 34 ఏండ్ల వయసున్న దంపతులు సినిమాలపై మక్కువతో నాలుగేళ్ళ క్రితం నగరానికి వచ్చారు. జూనియర్ ఆర్టిస్టులుగా పని చేస్తూ యాదగిరినగర్ లో నివాసం ఉంటున్నారు. మహిళ సమీప గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సూర్యనారాయణ(43) ఆరేళ్ళ క్రితం వీరికి పరిచయమయ్యాడు. ఐదు రోజుల క్రితం ఆయన ఏకంగా సదరు మహిళ ఇంటికే సూర్యనారాయణ వచ్చాడు. వాళ్ళింట్లోనే ఉంటున్నాడు. తన భార్య, కొడుకు, కూతురు తనని పట్టించుకోవడం లేదని వారితో చెప్పి బాధపడేవాడు. కూతురికి పెళ్లి చేసి పంపానని.. తండ్రిపై ఆమెకు ప్రేమ లేదని .. ఆమెతో చెప్పుకుంటూ బాధపడేవాడు. కాగా, సదరు మహిళను సత్యనారాయణ తన ప్రియురాలిగా భావించేవాడు. ఆమె మాట్లాడే మాటలు అతనికి సాంత్వన నిచ్చేవి. శనివారం రాత్రి మద్యం తాగిన మత్తులో ఇంటికి వచ్చిన సూర్యనారాయణ తన మనస్సులో ఉన్నదంతా దంపతుల ముందే చెప్పేశాడు. 'మీ ఆవిడ అంటే నాకు ప్రాణం.. ఆవిడ నా గుండె. ఆమె లేకపోతే నేనుండలేను. నాకు మీ ఆవిడ కావాలి. అవిడ్ని నాకిచ్చెయ్..నాతో పంపించు.. జీవితాంతం సంతోషంగా ఉండేలా మీ అవిడ్ని నేను చూసుకుంటా' అని ప్రియురాలి భర్తతో అన్నాడు. 'నా పెళ్ళాన్ని ఇవ్వమని నన్నే అడుగుతావా' అంటూ సదరు మహిళ భర్త అందుకు నిరాకరించాడు. ఆ రాత్రి ప్రియురాలి ఇంట్లోనే నిద్రించిన అతను తెల్లవారు జామున యూసుఫ్ గూడ పోలీస్ బెటాలియన్ పెట్రోల్ బంకుకు వెళ్లి.. రూ .500 పెట్రోల్ ని కొనుగోలు చేసి.. పెట్రోల్ క్యానుతో ఇంటికి చేరాడు. ప్రియురాలి ఇంటి ముందు తన శరీరంపై క్యాన్ లోని పెట్రోల్ అంతా పోసుకుని నిప్పంటించుకున్నాడు. 90 శాతం కాలిన గాయాలతో గాంధీ దవాఖానాలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రిప్టో చీటింగ్

ట్రేడింగ్ పేరుతో భారీ మోసాలు

పది రోజుల్లో కోటి రూపాయలకుపైగా లూటీ

విద్యావంతులే బాధితులు

ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనలు క్లిక్ చేసి బాధితులవుతున్న వైనం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్‌తో మంచి లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ సైబర్‌నేరగాళ్లు అందిన కాడికి దోచేస్తున్నారు. బిట్ కాయిన్ ధర లక్ష డాలర్లకు చేరువవుతుండగా, ఇతర క్రిప్టో కరెన్సీలలో రోజు వారిగా హెచ్చుతగ్గులుండడంతో చాలా మంది విద్యావంతులు స్టాక్స్ ఎక్స్ఛేంజ్ కంటే క్రిప్టోలో పెట్టుబడులు పెడితే లాభాలు ఆర్జించవచ్చనే ఆలోచనలో ఉంటున్నారు. అలాంటి వారినే లక్ష్యంగా చేసుకుంటూ సైబర్‌నేరగాళ్లు లక్షల రూపాయలు దోచేస్తున్నారు. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే రాచకొండ కమిషనరేట్ పరిధిలో రూ. కోటికిపైగా బాధితులు మోసపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు ఇందులో బాధితులుగా మిగులుతున్నారు. క్రిప్టోలో ఎక్కువగా యూఎస్‌డీటీపై పెట్టుబడి పెట్టండంటూ సైబర్‌నేరగాళ్లు సూచనలు చేస్తున్నారు. మోసపోతున్న వాళ్లు చాల మంది ఇన్‌స్టాగ్రామ్స్ రిల్స్‌లలో వచ్చే ట్రేడింగ్ ప్రకటనలతో ఈజీగా బుట్టలో పడేస్తున్నారు. సోషల్‌మీడియాలో సైబర్‌నేరగాళ్లు అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ఉపయోగిస్తూ ప్రముఖులు ట్రేడింగ్ చేసి భారీ లాభాలు సంపాదించారంటూ వారి డమ్మీ వీడియోలు తయారు చేసి ప్రకటనలు ఇస్తున్నారు. ఇలాంటి వాటికి కొందరు ప్రేరేపితమవుతుండగా, మరికొందరు ఇతర ప్రకటనలతో ట్రేడింగ్ ట్రాప్‌లో పడి భారీ మోసాలు చవిచూస్తున్నారు. సైబర్‌నేరగాళ్లు భారతదేశంలో మోసం ద్వారా బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేయించే రూపాయాలను, యూఎస్‌డీటీ క్రిప్టోలోకి మార్చి విదేశాలకు పంపిస్తున్న ఘటనలు కూడా ఉన్నాయి. ఇలా సైబర్‌నేరగాళ్లు క్రిప్టోలో ట్రేడింగ్ అంటూ అమాయకులకు వల వేస్తూ బాధితులను భిన్న రకాలుగా మోసం చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో బాధితులు సైతం నిందితులుగా మారే అవకాశాలున్నాయి.

ఇటీవల నమోదైన కొన్ని కేసులు

- బడంగ్‌పేట్‌కు చెందిన ఒక యువతి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రేడింగ్‌కు సంబంధించిన ప్రకటన చూసింది. ఆ ప్రకటనను క్లిక్ చేయడంతోనే ఒక వాట్సాప్ గ్రూప్‌లో చేరాలని సూచించడంతో ఆమె ఆ గ్రూప్‌లో చేరింది. అది ప్రత్యేకంగా క్రిప్టో ట్రేడింగ్ గ్రూప్ కావడంతో పాటు కిశోర్ లింగంపల్లి అనే పేరుతో దానిని నిర్వహిస్తున్నారు. మొదట రూ. 3 వేలతో ప్రారంభించి, కొన్ని లాభాలు చూపించారు. దీంతో ఆమెకు పూర్తిగా నమ్మకం వచ్చిన తరువాత పెట్టుబడిని నెమ్మదిగా పెంచుతూ, మీ డబ్బుకు నాది గ్యారంటీ అంటూ గ్రూప్ అడ్మిన్ కిశోర్ పేరుతో ఉన్న వ్యక్తి చెబుతూ వచ్చాడు. నేరగాళ్లు సూచించిన యాప్ నుంచి తన లాభాలు తీసుకోవడానికి బాధితురాలు ప్రయత్నించింది. అయితే ఇప్పుడే డ్రా చేసుకోవద్దని ఇంకా కొన్ని రోజులు ఇన్వెస్ట్ చేస్తే మంచి లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ దఫ దఫాలుగా లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టించారు. ఇలా రూ. 46.97 లక్షల వరకు బాధితురాలు క్రిప్టో ట్రేడింగ్ కోసం పెట్టుబడి పెట్టి మోసపోయింది.
- ప్రైవేట్ ఉద్యోగం చేసే ఎల్బీనగర్‌కు చెందిన యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో దాన్ యాప్ అండ్ సాట్ స్పోర్ట్స్ క్రిప్టో ట్రేడింగ్ కంపెనీ స్టాక్ అనాలసిస్, క్రిప్టో ట్రేడింగ్ సర్వీస్ చేస్తోందంటూ ఒక ప్రకటన చూసి క్లిక్ చేశాడు.
- ఆ తరువాత వాట్సాప్ గ్రూప్‌లో లింక్ పంపి అందులో బాధితుడి నెంబర్‌ను యాడ్ చేశారు. ఆ తరువాత యూఎస్‌డీటీ క్రిప్టో ట్రేడింగ్‌లో రూ. 20 శాతం పక్కాగా లాభాలొస్తాయంటూ నమ్మిస్తూ దఫ దఫాలుగా రూ. 21.86 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు.
- సరూర్‌నగర్ ప్రాంతంలో నివాసముండే ఒక వ్యాపారికి ఇన్‌స్టాగ్రామ్‌లో ధాన్ యాప్ అండ్ సాట్ స్పోర్ట్స్ క్రిప్టో ట్రేడింగ్ కంపెనీ స్టాక్ అనాలసిస్, క్రిప్టో ట్రేడింగ్ సర్వీస్ చేస్తోందంటూ ఒక ప్రకటన చూసి క్లిక్ చేశాడు. కొద్దిసేపటి తరువాత విక్కీ అనే పేరుతో ఒక వ్యక్తి వాట్సాఫ్ కాల్ చేశాడు. మా సర్వీస్‌లలో యూఎస్‌డీటీ క్రిప్టో రూ. 89కి అందిస్తాం, మీరు దానిపై పెట్టుబడి పెట్టండి తక్కువలో తక్కువ 20 శాతం మీకు లాభాలు వచ్చే విధంగా ప్లాన్ చేద్దామంటూ నమ్మించారు. వాళ్లతో మాట్లాడిన బాధితుడు వారి మాటలు నమ్మేశాడు, దఫ దఫాలుగా రూ. 45,43,998 పెట్టుబడి పెట్టాడు. ఇలా మొదట కొన్ని లాభాలు చూపించి, ఆ తరువాతా భారీగా పెట్టుబడి పెట్టించారు.

పార్టీకని వెళ్లి.. పరలోకాలకు

చెరువులో ముగ్గురు గల్లంతు.. శామీర్‌పేట మండలం పొన్నాల్‌లో ఘటన

పొన్నాల్ గండి చిత్తరమ్మ ఆలయంలో వారు తీసుకున్న ఫొటో

శామీర్‌పేట, ఫిబ్రవరి 16: ఈత సరదాకు మద్యం మత్తు తోడై చిన్ననాటి స్నేహితులను విడదీసింది. ఈత కొడుతు ఒకరు కాపాడేందుకు వెళ్లి మరొకరు నీట మునిగి గల్లంతయ్యారు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. జగద్గిరిగుట్టకు చెందిన పూమాల కుమారుడు బాలు(26) బీటెక్ పూర్తి చేసి ఐటీసీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే జగద్గిరిగుట్టలో తనతో పాటు చదువుకున్న సందీప్‌సాగర్(27), రాంపల్లి సందీప్, సాయిచందర్, నాగారానికి చెందిన ఒగ్గు బాలకృష్ణ , కర్ర నితీష్‌కుమార్‌తో కలిసి పార్టీ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆదివారం పొన్నాల్ చేరుకున్న వారంతా అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడే కోడిని కోసుకొని.. మద్యం, కల్లు తాగారు. అయితే స్నేహితుల్లోని రాంపల్లి సందీప్, సాయి చందర్, నితీష్ కుమార్ పని ఉందని పొన్నాల్‌కు వెళ్లగా.. బాలు, సందీప్ సాగర్, బాలకృష్ణ సరదాగా ఈత కొడుతామని చెరువులోకి దిగారు. అదే సమయంలో బాలు, సందీప్ సాగర్ నీట మునగగా బాలకృష్ణతో పాటు స్థానికులు రక్షించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లతో సహాయక చర్యలు చేపట్టారు. అయినా వారి ఆచూకీ లభ్యం కాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

సైబర్‌నేరగాళ్లా? బ్లాక్‌మెయిలర్లా?

తహసీల్దార్ కేసు విషయమై సర్వత్రా చర్చ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లు కొత్త ఎత్తులతో ప్రభుత్వ ఉద్యోగులను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే సైబర్‌నేరగాళ్ల ముసుగులో ఏసీబీ పేరుతో తెలిసిన వాళ్లే అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే ప్రభుత్వ ఉద్యోగులను బ్లాక్‌మెయిలింగ్‌లకు పాల్పడే అవకాశాలు సైతం ఉంటున్నాయనే చర్చ జరుగుతున్నది. యాదాద్రి జిల్లా, రాజాంపేట మండల తహసీల్దార్‌ను బ్లాక్‌మెయిల్ చేసిన సైబర్‌నేరగాళ్లు అతని కుటుంబ సభ్యుల నుంచి రూ. 3.3 లక్షలు కాజేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఏసీబీకి కూడా ప్రభుత్వ ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ ఏసీబీ ఎప్పుడు కూడా ప్రభుత్వ ఉద్యోగులను కేసులు నమోదుచేస్తామంటూ ఎప్పుడు కూడా కేసులు నమోదు చేయదని అలాంటి కాల్స్‌ను నమ్మొద్దంటూ సూచనలు చేశారు. డిజిటల్ అరెస్ట్‌లలో సైబర్‌నేరగాళ్లు మొదటగా కస్టమ్స్, సీబీఐ, ఈడీ పేర్లతో పోలీసుల దుస్తులతో సైబర్‌నేరగాళ్లు మాట్లాడుతూ భయాందోళనలు కల్గిస్తుంటారు. కాగా,ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అవినీతి గూర్చి బాగా తెలిసిన వాళ్లు ఏసీబీ పేరును ఉపయోగించే అవకాశాలున్నాయి. ఏసీబీ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేయరనే విషయం ఆయా అధికారులకు తెలిసినా కొన్ని సందర్భంలో తప్పులో కాలేస్తున్నారు.

కంపెనీ ఎండీ పేరుతో ఫేక్ కాల్స్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16 : ఓ కంపెనీ ఎండి ప్రొఫైల్ ఫొటో, వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించుకొని గుర్తుతెలియని దుండగులు దోచుకునేందుకు యత్నించారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ రోడ్ నం.10లో నివాసం ఉండే జీఏ శర్మ నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్లో సీనియర్ మేనేజర్గా పనిచేస్తున్నాడు. అతని కంపెనీ ఎండీ ప్రొఫైల్ ఫొటో, వ్యక్తిగత సమాచారాన్ని వాడుకుంటూ కొందరు. గుర్తు తెలియని దుండగులు అతని బంధువులు, స్నేహితులకు ఫోన్ చేసి ఆర్థిక లావాదేవీల గురించి ఆరాతీశారు. ఆ సమాచారాన్ని సీనియర్ మేనేజర్ దృష్టికి తీసుకురాగా, అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాఖ
125, గ్రౌండ్ ఫ్లోర్, బోలా రెసిడెన్సీ
ప్లాట్ నం. 151-151/A, వాసవి నగర్
భార్యాన, సికింద్రాబాద్, తెలంగాణ-500009

25-02-2025న బంగారు ఆభరణాల వేలం

టి.ఎ. మోహన్ రాజ్, లాకర్ నం.379
తొల్లికొండ అంజయ్య మోహన్ రాజ్ పేరున కెనరా బ్యాంక్, (సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాఖ)లో అద్దెకు తీసుకున్న లాకర్‌ను చాలా కాలం నుండి ఆపరేట్ చేయడం లేదు మరియు లాకర్‌కు సంబంధించిన అద్దె కూడా చెల్లించలేదు. ప్రొసీజర్ ప్రకారం లాకర్‌ను పగులగొట్టి తెరువబడినది. లాకర్ లోపల బంగారు ఆభరణాలు లభించినవి. దీనికి సంబంధించి ఏదేని అభ్యంతరం ఉన్నచో 25-02-2025న లేదా ఆలోగా బ్రాంచ్‌ను సంప్రదించండి. ఆసక్తిగల పార్టీలు పైన తెలిపిన సంబంధిత బ్రాంచికు 23-02-2025 నుండి 25-02-2025న సా. 4.00 గం.వరకు క్లోజ్/సీల్ కవర్‌లో వారి ఆఫర్లను దాఖలు చేయవలెను. పైన తెలిపిన శాఖను సంప్రదించి కార్యాలయ వేళల్లో బంగారం తనిఖీ చేసుకోవచ్చును.
ఎక్కువ కోట్ చేసిన వారు అమ్మకానికి ఎంపిక చేయబడతారు. బ్యాంకు నిర్ణయమే తుదిగా ఉంటుంది మరియు అన్ని పార్టీలు దానికి కట్టుబడి ఉండవలెను.
తేది: 16-02-2025 ప్రదేశం: హైదరాబాద్ సం/- అభీక్షత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
ప్యాట్నీ సర్కిల్ శాఖ, సికింద్రాబాద్
చిరునామా: 8-1-384,385 a 468, ఆర్‌పి రోడ్డు సికింద్రాబాద్-500003
తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నం. 040-27805566
ఇ-మెయిల్: cb13018@canarabank.com

25-02-2025న బంగారు ఆభరణాల వేలం

శ్రీమతి సుజాత సుబ్రమన్యన్, లాకర్ నం.336
శ్రీమతి సుజాత సుబ్రమన్యన్ పేరున గత 20 సంవత్సరాల నుండి కెనరా బ్యాంక్ (ఆర్.పి.రోడ్డు) సికింద్రాబాద్‌లో అద్దెకు తీసుకున్న లాకర్‌ను చాలా కాలం నుండి ఆపరేట్ చేయడం లేదు మరియు లాకర్‌కు సంబంధించిన అద్దె కూడా చెల్లించలేదు. ప్రొసీజర్ ప్రకారం లాకర్‌ను పగులగొట్టి తెరువబడినది. లాకర్ లోపల బంగారు ఆభరణాలు లభించినవి. దీనికి సంబంధించి ఏదేని అభ్యంతరం ఉన్నచో 25-02-2025న లేదా ఆలోగా బ్రాంచ్‌ను సంప్రదించండి. ఆసక్తిగల పార్టీలు పైన తెలిపిన సంబంధిత బ్రాంచికు 23-02-2025 నుండి 25-02-2025న సా. 4.00 గం.వరకు క్లోజ్/సీల్ కవర్‌లో వారి ఆఫర్లను దాఖలు చేయవలెను. పైన తెలిపిన శాఖను సంప్రదించి కార్యాలయ వేళల్లో బంగారం తనిఖీ చేసుకోవచ్చును.
ఎక్కువ కోట్ చేసిన వారు అమ్మకానికి ఎంపిక చేయబడతారు. బ్యాంకు నిర్ణయమే తుదిగా ఉంటుంది మరియు అన్ని పార్టీలు దానికి కట్టుబడి ఉండవలెను.
తేది: 16-02-2025 ప్రదేశం: హైదరాబాద్ సం/- అభీక్షత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
గాంధీనగర్ శాఖ, హైదరాబాద్
చిరునామా: నెం.1-1-687/1/5, గాంధీనగర్ హైదరాబాద్. తెలంగాణ-500080
టెలిఫోన్ నం. 040-23438634
ఇ-మెయిల్: c130848@canarabank.com

25-02-2025న వెండి ఆభరణాల వేలం

శ్రీమతి కిరణ్మయి పి, లాకర్ నం.124
శ్రీమతి కిరణ్మయి పి పేరున గత 17 సంవత్సరాల నుండి కెనరా బ్యాంక్ (గాంధీనగర్) హైదరాబాద్‌లో అద్దెకు తీసుకున్న లాకర్‌ను చాలా కాలం నుండి ఆపరేట్ చేయడం లేదు మరియు లాకర్‌కు సంబంధించిన అద్దె కూడా చెల్లించలేదు. ప్రొసీజర్ ప్రకారం లాకర్‌ను పగులగొట్టి తెరువబడినది. లాకర్ లోపల వెండి మరియు బంగారు ఆభరణాలు లభించినవి. దీనికి సంబంధించి ఏదేని అభ్యంతరం ఉన్నచో 25-02-2025న లేదా ఆలోగా బ్రాంచ్‌ను సంప్రదించండి. ఆసక్తిగల పార్టీలు పైన తెలిపిన సంబంధిత బ్రాంచికు 23-02-2025 నుండి 25-02-2025న సా. 4.00 గం.వరకు క్లోజ్/సీల్ కవర్‌లో వారి ఆఫర్లను దాఖలు చేయవలెను. పైన తెలిపిన శాఖను సంప్రదించి కార్యాలయ వేళల్లో వెండిని తనిఖీ చేసుకోవచ్చును.
ఎక్కువ కోట్ చేసిన వారు అమ్మకానికి ఎంపిక చేయబడతారు. బ్యాంకు నిర్ణయమే తుదిగా ఉంటుంది మరియు అన్ని పార్టీలు దానికి కట్టుబడి ఉండవలెను.
తేది: 16-02-2025 ప్రదేశం: హైదరాబాద్ సం/- అభీక్షత అధికారి, కెనరా బ్యాంక్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE
★మీ బంగారం మణప్పురం ముత్తూట్ మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న, మా డబ్బుతో, విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్
NT-330701
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326646

OLD AGE HOME
★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-329032

WATER PROOFING
★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898.
NT-329018

PEST CONTROL
★KS పెస్ట్ కంట్రోల్ టర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886.
NT-327477

PLOT FOR SALE
★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214.
NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్.6304274859.
NT-326649
★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921.
NT-329085

WANTED
★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883.
NT-329207
★Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921.
NT-329086

WANTED SECURITY GUARDS
★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670.
NT-327487

MULTIPLE EARNINGS
★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672.
NT-327481

CHANGE OF NAME
★I MUAY SNEHA W/O R.SAI KUMAR R/O H.NO FLAT NO 106, SATHYA SAI NILAYAM, NARASIMHA REDDY COLONY,MALKAJGRI, HYDERABAD, MEDCHEL TELANGANA.CHANGED MY NAME TO SAI SNEHA FOR ALL FUTURE PURPOSE
NT-329048

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవల